

కుమ్మరి సంఘం బస్తీలో స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, వివిధ శాఖల అధికారులు

కుమ్మరిబస్తీ సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే ముఠాగోపాల్

కవాడిగూడ, సెప్టెంబరు29 (ఆంధ్రజ్యోతి): కుమ్మరి బస్తీలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి, రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అధికారులను ఆదేశించారు. బస్తీలో నిత్యం డ్రైనేజీలు ఉప్పొంగుతున్నాయని, కలుషిత నీటి సరఫరా అవుతుందని, రోడ్లసరిగా లేవని సోమవారం బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. పురాతన డ్రైనేజీ పైప్ లైన్ల వల్ల నిత్యం డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయన్నారు. డ్రైనేజీ నీరు నల్లాల్లోకి వెళ్తుందన్నారు. గుంతలమయమైన రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ, కుమ్మరి బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు ముఠా జైసింహా, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాలశ్యామ్‌యాదవ్, నగర నాయకులు శ్రీనివాస్‌యాదవ్, కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఎస్ శ్రీరాములు, నాయకులు ఎం శ్రీనివాస్, నర్సింగ్‌రావు. వినోద్‌కుమార్, విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు రవియాదవ్, సురేష్, శ్రీహరి, రాజుయాదవ్, వేణు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తున్న గాంధీనాయక్ తదితరులు

స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేయాలి

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ వ్యవస్థాపకుడు గాంధీనాయక్

కవాడిగూడ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలనే నిబంధనను సెక్షన్ 21/3 , 1995ను ప్రభుత్వం వెంటనే తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీ వ్యవస్థాపకుడు ధారావత్ గాంధీనాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో 1995 తరువాత ఇద్దరికి మించి పిల్లలు కలిగిన తల్లిదండ్రులు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏ రాష్ట్రంలో లేని నిబంధన తెలంగాణలో ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ఈ చట్టంను తొలగించాలని, దీనికోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు కపుడె మహేందర్, గోపాల్‌నాయక్, తులసీరాంనాయక్, మహేందర్, రాజు. ఎడెల్లి భూపాల్, అశోక్, చంద్రయ్య, బాబు. వెంకట్‌నాయక్, రవికిరణ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ముసారాంబాగ్ బ్రిడ్జి వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

ముసారాంబాగ్ బ్రిడ్జి పరిశీలన

అంబర్‌పేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం ముసారాంబాగ్ బ్రిడ్జిని పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ముసారాంబాగ్ సర్వీస్ రోడ్డుపై చెత్తాచెదారం పేరుకుపోయిందని, రోడ్డుకు గుంతలు ఏర్పడ్డాయని, దీంతో వాహన రాకపోకలను అధికారులు ఆపివేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వెంకటేష్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను పిలిపించి ఈ విషయమై చర్చించారు. బ్రిడ్జిని ఇరువైపులా మూసివేయంతో దిల్‌షుక్‌నగర్ వైపు రాకపోకలు సాగించేవారు గోల్నాక న్యూ బ్రిడ్జిపై నుంచి ప్రయాణాలు చేస్తున్నారన్నారు. దీనిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు.

రైలు ప్రయాణికుడి బ్యాగు చోరీ

బర్కత్‌పుర, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికుడి బ్యాగు చోరీకి గురైంది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో నగరానికి చెందిన మేడిపల్లికి చెందిన అమరేందర్‌రెడ్డి రుషికేషి ప్రయాణిస్తున్నాడు. ఆగ్రా కంటోన్మెంట్ స్టేషన్ వద్ద నెమ్మదిగా పోతున్నది. అమరేందర్‌రెడ్డి బ్యాగును చోరీ చేసి రైలు దిగి ఒక దొంగ పారిపోయాడు. ఈ బ్యాగులో రెండు సెల్‌ఫోన్‌లు, ఏటీఎం, ప్యాన్‌కార్డులు, దుస్తులున్నాయి. సోమవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం ఆగ్రా రైల్వే పీఎస్‌కు బదిలీచేసినట్లు సీఐ తెలిపారు.

హైడ్రా హైకోర్టు స్టే ఉల్లంఘన: సుధాకర్‌రెడ్డి

రాంనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : బాగ్‌అంబర్‌పేటలోని 563/1 సర్వేనంబర్‌లో గల తమ స్థలాన్ని హైడ్రా బలవంతంగా తీసుకొని బతుకమ్మకుంటను ఏర్పాటు చేసి, సీఎంతో ప్రారంభింపజేసి హైడ్రా హైకోర్టు స్టేను ఉల్లంఘించిందని స్థల యజమానిగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఛేనంబర్‌లో తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ స్థలాన్ని ఆజాం అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేశానన్నారు. ఈ స్థలంలో ఎలాంటి చెరువు నిర్మాణం చేయవద్దని హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ హైకోర్టుకు హైడ్రా తప్పుడు సమాచారం ఇస్తూ చెరువును తవ్విందన్నారు. తమ స్థలంలో అక్రమంగా ప్రవేశించిన మాజీ ఎంపీ వి.హనుమంతరావుతో పాటు అతడి అనుచరులపై కేసు పెడుతున్నట్లు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

రాంనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అంబర్‌పేట నియోజకవర్గ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బాగ్‌అంబర్‌పేటలో బతుకమ్మకుంట పునరుద్ధరణకు 35 సంవత్సరాలుగా పోరాడి సాధించిన మాజీ ఎంపీ వి.హనుమంతరావు పేరును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆ మేరకు జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎంకు బొకే అందజేస్తున్న జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ రాంబాబు , కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్



రాంనగర్ రామాలయంలో నిర్వహిస్తున్న చండీహోమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ ఆనంద్ ముదిరాజ్, మాజీ చైర్మన్‌లు రవియాదవ్, రాజేశ్వరి



టీఆర్‌టీ కాలనీలో అమ్మవారి పూజా కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్



నాగమయ్యకుంటలో మా వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రావు, సతీష్, రాము, సుధాకర్



జెమినీకాలనీలో మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగేష్ ముదిరాజ్ తదితరులు

చల్లంగా చూడమ్మా

● వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రులు

మమ్ములను చల్లంగా చూడమ్మా అంటూ భక్తులు దుర్గాదేవిని వేడుకున్నారు. ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో 8వ రోజైన సోమవారం కూడా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయాలు, మండపాలలో అమ్మవారు సరస్వతీ దేవీ అలంకరణలో ప్రజలకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు ఆలయాలలో చండీహోమాలు, అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. -(జోన్‌బృందం)



బతుకమ్మకుంట మైసమ్మ దేవాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ శివకుమార్



అంబర్‌పేటలో సరస్వతి అలంకరణలో మహంకాళి



గోల్నాక : జ్ఞాన సరస్వతీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు



లలితానగర్‌లోని అమ్మవారి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి జీ.ఎన్.కేశవ్



చిక్కడపల్లి: స్వామివివేకానందనగర్ బస్తీలో బీజేవైఎంనేత సంపత్ యాదవ్ ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహిస్తున్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్



కవాడిగూడ: చండీహోమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్, మాజీ కార్పొరేటర్ రవీందర్



కవాడిగూడ: గండిమైసమ్మ దేవాలయం వద్ద నిర్వహిస్తున్న పూజలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెంకటగోవింద్‌రావు, ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు



బర్కత్‌పుర: శృంగేరీ శంకరమఠంలో కొండూరి పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారాయణం, చిత్రంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గీతామూర్తి



బర్కత్‌పుర: సద్దుల బతుకమ్మలతో కరాటేలో వరల్డ్ రికార్డు సాధించిన అమృతారెడ్డి, ఘనసంతోషిణిరెడ్డి



గోల్నాక: తిరుమలనగర్ సీపీఎల్ రోడ్‌లోని రేణుకా ఎల్లమ్మ, నాగదేవత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్ దంపతులు



గోల్నాక: జైస్వాల్‌గార్డెన్ కాలనీ మైసమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



గోల్నాక: అంబర్‌పేట సీపీఎల్ రోడ్‌లోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్నదానం



చిక్కడపల్లి: ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో రాజరాజేశ్వరి మాత అలంకారంలో అమ్మవారు

పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో పలువురు ప్రముఖులు విజయస్వర్ణనంది పురస్కారాలను అందుకున్నారు. ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధానకార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలు హాజరై వాటిని అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సాంస్కృతిక కళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. పోలీస్ అదనపు డీసీపీ రాందాసు తేజావత్, లంక లక్ష్మీనారాయణ, అంజనికుమారి పాల్గొన్నారు.

కనీస వేతనాల సవరణపై చర్చ

చిక్కడపల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో జరుగుతున్న కనీస వేతనాల సవరణపై వక్తలు విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహామండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన కార్మికశాఖ కార్యాలయంలో సంయుక్త సమావేశం సోమవారం జరిగింది. అదనపు కార్మికశాఖ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో నెదర్లాండ్స్ ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ పాలసీ సలహాదారు చార్లెస్ బెర్నార్డ్, ఐఎల్‌ఓ డైరెక్టర్ మిచికో మియామోటో ఈ అంశంపై చర్చించారు.

వాలీబాల్ లీగ్ పోటీలకు రండి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రైమ్ వాలీబాల్ లీగ్ పోటీలకు రావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు యజమాని అభిషేక్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు చిట్టి శ్రీధర్ ఆహ్వానించారు. గచ్చిబౌలి వేదికగా వచ్చే గురువారం నుంచి లీగ్ జరగనుంది. సోమవారం బర్కత్‌పురలోని కిషన్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జెర్సీని అందించారు.





● ప్రైమ్ వాలీబాల్ లీగ్ పోటీలకు రావాలని కేటీఆర్‌ను అభిషేక్ రెడ్డి ఆహ్వానించారు. సోమవారం నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జెర్సీని అందించారు.



మాట్లాడుతున్న డీఎంసీ రామానుజలరెడ్డి, హాజరైన దోమలగూడ ఏసీపీ యాదగిరి, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు

బతుకమ్మ వేడుకలకు అంతా సిద్ధం

● డీఎంసీ రామానుజలరెడ్డి

రాంనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు అంతా సిద్ధం అని ముషీరాబాద్ సర్కిల్ డీఎంసీ రామానుజలరెడ్డి సూచించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సోమవారం ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయంలో పోలీసు, జీహెచ్ఎంసీ, జలమండలి, హెచ్ఎండీఏ, ట్రాఫిక్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. బతుకమ్మ ఆడేందుకు హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాలతోపాటు నగర నలుమూలల నుంచి వేలాది మంది మహిళలు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు. దోమలగూడ ఏసీపీ యాదయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థానికతపై స్పష్టత ఇవ్వాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): 190 జీవోలో స్థానికతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని 317 ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్యదర్శి ఐలయ్యలు కోరారు. సోమవారం వారు చిక్కడపల్లిలో మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం స్పందించి బాధితులు అందరికీ న్యాయం జరిగేలా శాశ్వతంగా వారి సొంత జిల్లా, జోన్లకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ ప్రతినిధులు మల్లేష్, రమేష్, సంజయ్, పృథ్వి శ్రీశైలం, సంపత్‌పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భాగ్యరెడ్డివర్మ

చిక్కడపల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కన్నా ముందే దళితులపై జరుగుతున్న సామాజిక వివక్షపై పోరాడిన భాగ్యరెడ్డివర్మ బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి అని సీపీఎం నాయకుడు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావులు శీర్షికన జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా భాగ్యరెడ్డివర్మ యాదిలో సంస్మరణ సభ జరిగింది. సభకు గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించారు. విద్య మాత్రమే దళితులను ఉన్నతస్థాయికి తీసుకు వెడుతుందని చాదర్‌ఘాట్‌వద్ద ఆది హిందూ కేంద్రం నుంచి 26 ప్రాథమిక పాఠశాలలను ఆరంభించి దళిత పిల్లలను చదువుపై వర్మ ఆసక్తి కల్పించారని నరసింహారెడ్డి అన్నారు. సభలో యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సంఘసేవకులు నైషధం సత్యనారాయణమూర్తి, గాయని అన్నపూర్ణ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పార్టీ యువనేత జైసింహ, మహిళలు పాల్గొన్నారు. వాలీబాల్ గ్రౌండ్‌లో ఈ వేడుకలు జరిగాయి. - (ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి)



అంబర్‌పేట సీపీఎల్ రోడ్‌లోని రేణుకా ఎల్లమ్మ, నాగదేవత ఆలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎం.పీ. వి.హనుమంతరావు తదితరులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. వారి వెంట కార్పొరేటర్ ఇ.విజయకుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు కాలేరు పద్మావెంకటేష్, పుల్ల నారాయణస్వామి, కాంగ్రెస్ నేతలు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

(గోల్నాక, సెప్టెంబరు 29 ఆంధ్రజ్యోతి)

సంబరంగా బతుకమ్మ ఉత్సవాలు

బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నారు. బతుకమ్మలను పేర్చి ప్రధానకూళ్లలో మహిళలు అంతా చేరి ఆడిపాడుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంటున్నది. - జోన్‌బృందం



● వేడుకలకు రండి

డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే బతుకమ్మ వేడుకలకు హాజరు కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావుకు ఆహ్వానపత్రం అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతమ్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.గోవర్ధన్‌రెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి తదితరులు. - రాంనగర్



ప్రకృతితో ముడిపడి ఉన్న పండగ బతుకమ్మ : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, బర్కత్‌పుర సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బతుకమ్మ పండగ ప్రకృతితో ముడిపడి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్ లో సోమవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళలు బతుకమ్మలను ముస్తాబు చేసుకుని గ్రౌండ్‌కు తరలి వచ్చారు. బతుకమ్మ ఆడిపాడారు. మంగ్లీ బతుకమ్మ పాటలు పాడుతూ ప్రేక్షకులు ఉల్లాసాన్ని నింపారు. కాగా, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి సారథ్యంలో బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేస్‌యాదవ్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ మహిళా కమిటీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి ధూల్‌పేట సంఘం బతుకమ్మ కైవసం చేసుకుంది. కార్యక్రమంలో మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, మహిళా కమిటీ అధ్యక్షురాలు చామకూర సుజాత తదితరులు పాల్గొన్నారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి



హైకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

చిక్కడల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్ లోని లక్ష్మీగణపతి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రవణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన తన కుటుంబసభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు. పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగ్‌రావుతో కలిసి న్యాయవాది, ఆలయ ధర్మకర్త బానుచందర్.. న్యాయమూర్తికి తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు. ధర్మకర్తలు గుర్రం దినేష్, బండారి నవీన్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.